తపస్వి - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

సంచిక : 01 | సంచిక : 215 | శనివారం, 1 ఆగస్టు 2026 | www.tmedia.net.in | A4

వైభవ్ వైస్ కెప్టెనా: హర్ష భోగ్లే

వైభవ్ సూర్యవంశీ వైస్ కెప్టెనా అని తన వర్తమానాలు, హర్ష భోగ్లే వ్యాఖ్యలు వివాదంలో పడ్డ వర్తమానాలు పంచుకున్నారు. మరోవైపు సూర్యవంశీ, వరుణ్ చక్రవర్తి, వర్తమానాలు పంచుకోవడం, విశేష విజయ సమయాలు పుట్టుకతో వచ్చిన పరిణామ వరుసలు వర్తమానాల పరిధిని, విశేష పరిణామాలు.

- 12 ఇన్నింగ్స్‌లలో 17.2 సగటుతో 207 పరుగులు చేసిన సూర్యవంశీకి ఈ బాధ్యతలు ఇవ్వడం సరైనంది
- అతి ప్రతి అసాధారణమైనదే, కానీ అతడు నేర్చుకోవాల్సింది ఇంకా ఉంది
- ఇలాంటి బాధ్యతలకు ప్రస్తుతానికి అర్హుడు కాదు

ఫిట్‌నెస్ పరీక్షలో బుమ్రా పాస్..

శ్రీలంక సిరీస్‌కు యార్కర్ కింగ్!

శ్రీలంక ప్రయణానికి ముందే భారత జట్టుకు గుడ్‌న్యూస్. ఇంగ్లండ్ ప్రయటనలో గాయపడిన ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చేస్తున్నాడు. గాయం నుంచి కోలుకున్న ఈ యార్కర్ కింగ్ ఫిట్‌నెస్ పరీక్షలో పాసయ్యాడు. దాంతో, త్వరలో లంకతో జరగబోయే రెండు టెస్టుల సిరీస్‌కు బుమ్రా అందుబాటులో ఉంటాడని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. శుభమన్ గిల్ సారథ్యంలో టీమిండియా ఆగస్టులో లంకసంది.

బాక్సింగ్ ఫైనల్లో ప్రీతి..

జుడో క్వార్స్‌లో ముగ్గురు..!

కామన్వెల్త్ క్రీడల్లో భారత బాక్సర్ జోరు కొనసాగుతోంది. ఇప్పటికే పదిమంది సెమీ-ఫైనల్ దూసుకెళ్లగా.. వీరిలో ప్రీతి పవార్ ఫైనల్లో అడుగుపెట్టింది. శుక్రవారం జరిగిన మహిళల 54 కిలోల విభాగం సెమీస్‌లో పంచ్‌లతో చెలరేగిన ప్రీతి జాంబీకాకు చెందిన జ్వాపే (జ్వర్)ను చిత్తుగా ఓడించింది. ఇక జుడోలో ముగ్గురు ముందంజ వేశారు. మహిళల జుడో పోటీలో శ్రద్ధా కడుబాల్ చోపాడే, పురుషుల విభాగంలో హర్జ్ సింగ్, రోహిత్ బషీర్‌లు క్వార్టర్ ఫైనల్ చేరారు.

రామాయణ విజువల్స్ వండర్- టైలర్‌లో గూస్‌బంప్స్



భారతీయ సినీ చరిత్రలోనే భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న రామాయణం పార్ట్ 1 టైలర్ రీలింట్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చేశింది. దిగ్గజ దర్శకుడు నితేష్ తివారీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీస్తున్న ఈ సినిమాలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, సీతాదేవిగా సాయి పల్లవి, రావణాసురుడిగా యస్ నటిస్తున్నారు. విడుదలైన ఈ టైలర్ చూసిన వారంతా అందులోని విజువల్స్, భారీ సెట్టింగ్స్ చూసి ఆశ్చర్యపోతున్నారు. ప్రతి ఫ్రేమ్‌ను ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దారనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఈ టైలర్‌లో ప్రేక్షకులకు కొన్ని సీన్స్ గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి. అవి సినిమాలో కీలకమైన ఘట్టాలుగా తెలుస్తున్నాయి.

ఆగస్టులో బాక్సాఫీస్ సందడి-

వరుణ్, రవితేజ, సూర్య సినిమాలు-

వరుణ్ తేజ్ | రవితేజ | సూర్య

మూవీ లవర్స్‌కు 2026 చేసవి చప్పగా సాగిపోయినా జూన్, జూలై నెలలు మాత్రం కావాల్సినంత వినోదాన్ని అందించాయి. జూన్‌లో పెద్ది, మా ఇంటి బంగారం వంటి సినిమాలు హిట్ అవ్వగా, ఈ నెలలో లినిస్‌తో అనీల్ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ చిత్రంతో పాటు జననాయకుడు, చెన్నై లవ్ స్టోరీ, శ్రీనివాస మంగాపురం లాంటి సినిమాలు వచ్చాయి. అయితే ఈ రెండు నెలలకు రెట్టింపు జోష్‌లో సందడి చేసేందుకు ఆగస్టులో మరికొన్ని సినిమాలు రెడీ అవుతున్నాయి. ఇందులో తెలుగుతో పాటు తమిళ, కన్నడ సినిమాలు ఆకట్టుకుంటున్నాయి. మరి ఆ లిస్ట్ పై ఓ లుకేద్దామా?

టాలీవుడ్‌లో హాట్ టాపిక్..

మల్టీప్లెక్స్ బిజినెస్‌లోకి రామ్ చరణ్, ఎన్టీఆర్!

మల్టీప్లెక్స్ రంగంలోకి టాలీవుడ్ టాప్ హీరోలు రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ ఎంట్రీ ఇస్తున్నారంటూ ప్రస్తుతం ఫిలిం నగర్ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. బిగ్ బిజినెస్ అగ్ర కథానాయకులు మహేష్ బాబు ఏఎంబీ సినిమాస్, అల్లు అర్జున్ ఏఏవీ సినిమాస్, విజయ్ దేవరకొండ ఏవీడీ సినిమాస్ రవితేజ ఏఎంబీ సినిమాస్ పేర్లతో థియేటర్ వ్యాపారంలో విజయవంతంగా రాణిస్తుండగా, ఇప్పుడు వారేదే బాటలోనే ఈ ఇద్దరు మెగా, నందమూరి హీరోలు కూడా అడుగుపెట్టాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.